

అంగన్‌వాడీలకు మహర్దశ

జనగామ కల్చరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తరూపు తీసుకొచ్చేందుకు సమాయత్తమవుతున్నాయి. కార్పొరేట్ కిడ్స్ స్కూల్స్ తరహాల్లో కేంద్రాలను మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. ప్రస్తుత అంగన్‌వాడీ కేంద్రాలను అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. గ్రామీణ స్థాయిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటికే పౌష్టికాహార ప్రాధాన్యం, పిల్లలు, గర్భిణులు, బాలింతలకు సేవలందిస్తూ పిల్లలకు ప్రీ స్కూల్ విద్యను కూడా అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వికలాంగుల,



- కార్పొరేట్ కిడ్స్ స్కూల్స్ తరహాలో కసరత్తు
- జిల్లాలో 33 అంగన్‌వాడీ కేంద్రాల ఎంపిక
- రూ.లక్షతో అధునాతన హంగులు
- చిన్నారులకు మౌలిక వసతుల కల్పన
- రూపురేఖలు మార్చుతున్న ప్రభుత్వాలు

వయోవృద్ధులు, మహిళా, శిశు సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలన్నింటినీ 'కార్పొరేట్ కిడ్స్ స్కూల్ స్థాయి'లో అత్యాధునిక హంగులు కల్పించడానికి చర్యలు చేపట్టింది.

మొదటి దశలో 33 కేంద్రాలు ...

అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరించేందుకు జిల్లాలో మొదటి దశలో 33 కేంద్రాలను ఎంపిక చేశారు. వాటిని ఆధునీకరించి మెరుగైన వసతులు కల్పించడానికి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. తొలుత సొంత భవనాలు ఉన్న కేంద్రాలను అధునాతనంగా తీర్చిదిద్దుతున్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న వాటికి మాత్రం నూతన భవన నిర్మాణ సమయంలోనే తీర్చిదిద్దాలని నిర్ణయించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలు చదువుతున్నారు. వీటిని కార్పొరేట్ కిడ్స్ పాఠశాలల మాదిరిగా తీర్చిదిద్దడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. భవనాలకు రంగులు వేయించడం, తరగతి గదిలో చిన్నారులను ఆకట్టుకునేలా బొమ్మల పెయింటింగ్, మరుగుదొడ్ల నిర్మాణం, సురక్షిత తాగునీటి సౌకర్యం కల్పించేందుకు రెడీ అయ్యారు. కొత్తగా ఫర్నిచర్‌ను సమకూర్చనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను కిడ్స్ పాఠశాలలుగా మార్చడానికి ఒక్కో కేంద్రానికి రూ.లక్ష నిధులు ఖర్చు చేస్తున్నారు. పనుల

మిగతా 8వ పేజీలో...

సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

ఎన్యుమరేటర్లకు సందేహాలుంటే కలెక్టర్ల దృష్టికి తేవాలి : వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

జనగామ రూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేపై హైదరాబాద్ నుంచి భట్టి, సీఎస్ శాంతకుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్‌లతో కలిసి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియను యావత్తు దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తోందన్నారు. సర్వేపై ప్రజలతో మమేకమైతే సందేహాలు ఏమిటో తెలుస్తాయని, ఏమైనా సందేహాలు ఉంటే ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లా కలెక్టర్లు, ఎన్యూమరేటర్లు నిరంతర పర్యవేక్షణ చేయాలని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలన్నారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శ్రీను కుటుంబానికి కేసీఆర్ చేయూత



శ్రీను కుటుంబానికి చెక్ అందచేస్తున్న కేసీఆర్, ఎర్రబెల్లి

రూ.3లక్షల ఆర్థికసాయం

పాలకుర్తి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): తనకు న్యాయం జరగలేదని గత నెలలో పోలీస్‌స్టేషన్‌లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన పాలకుర్తి మండలంలోని కొండాపురం శివారు మేకల తండాకు చెందిన శ్రీను కుటుంబానికి మాజీ సీఎం కేసీఆర్ చేయూతనిచ్చారు. శ్రీను తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి.. శనివారం హైదరాబాద్‌లో కేసీఆర్‌ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. దాంతో స్పందించిన కేసీఆర్.. శ్రీను తల్లిదండ్రులు మంగ్రీ, యాకూబ్‌ను ఓదార్చి.. తన వ్యక్తగతంగా రూ.3లక్షల సాయంగా చెక్కును అందజేశారు. శ్రీను కుటుంబానికి న్యాయం జరుగకపోతే జనవరిలో తాను వారి ఇంటికి వస్తానని ఈ సందర్భంగా కేసీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో జరుపుల బాలూనాయక్, నవీన్, ఎల్లయ్య, బిల్లా సుధీర్‌రెడ్డి, రాంసింగ్, శ్రీనివాసరావు, నర్సింహనాయక్ తదితరులున్నారు.

అడుగు దూరంలో..

- విశ్వ విజేత కిరీటానికి చేరువైన ఓరుగల్లు చెస్ దిగ్గజం
- ఐదు రౌండ్లు ముగిసే సరికి 2808.1పాయింట్లతో దూసుపోతున్న అర్జున్
- ఇప్పటికే చెస్ క్లాసికల్ ఫిడే రేటింగ్‌లో రెండో స్థానం



ఇరిగేశి అర్జున్

వివరాలు 6లో..

మెదడుకు పదును పెట్టేలా..

- ఆకట్టుకుంటున్న టెక్నోజియాన్ ఈవెంట్లు
- సాంకేతిక ప్రదర్శనలతో విద్యార్థుల సందడి
- పోటాపోటీగా పాల్గొన్న విద్యార్థులు
- నిట్ క్యాంపస్‌లో 50కిపైగా ఈవెంట్ల నిర్వహణ
- కొత్తవిషయాలు తెలుసుకుంటున్నామంటున్న స్టూడెంట్స్
- స్ఫూర్తినింపిన అతిథుల ప్రసంగాలు



చిన్నారుల ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న యువతి

వివరాలు 7వ పేజీలో...

తప్పులు దొర్లితే చర్యలు

- కుల గణన సమగ్రంగా ఉండాలి: కలెక్టర్
- జనగామ, పాలకుర్తి, గూడూరు, చంద్రుతండాల్లో సర్వే పరిశీలన



పాలకుర్తిలో కుల గణనను పరిశీలిస్తున్న కలెక్టర్

పాలకుర్తి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కుల గణనలో ఎలాంటి తప్పులు దొర్లకుండా సమగ్రంగా ఉండేలా ఎన్యుమరేటర్లు పని చేయాలని, తప్పులు దొర్లితే చర్యలు తప్పవని కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ హెచ్చరించారు. అన్నారు. శనివారం పాలకుర్తి, గూడూరు గ్రామాల్లో చేపడుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 130మంది ఎన్యుమరేటర్లను నియమించామని తెలిపారు. సర్వే ఫారంలో ఉన్న 75 ఖాళీలను పూర్తిగా నింపాలన్నారు. కుల గణన సమగ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అందులో ఏ గల్లా కూడా ఖాళీలేకుండా ఉండాలన్నారు. రోజుకు 10 ఇండ్లు మాత్రమే కుల గణను చేయాలన్నారు. తప్పులు దొర్లకుండా ప్రతీదీ క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లకు అందరు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, నాయబ్ తహసీల్దార్ వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.

- జనగామ రూరల్: సమగ్ర కుటుంబ సర్వే సమర్థవంతంగా జరుగుతుందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే తీరును శనివారం జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే

మిగతా 8వ పేజీలో...

రేపటి ప్రజావాణి రద్దు: కలెక్టర్

జనగామ రూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఈనెల 11న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో 11(సోమవారం) నిర్వహించే ప్రజావాణి రద్దు పరిచనట్టు పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని సూచించారు.

జనగామలో రోడ్డు ప్రమాదం

జనగామ రూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): యశ్వంతపూర్ జాతీయ రహదారి వై జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న కారును వై జంక్షన్ క్రాసింగ్ వద్ద కృజర్ వేగంగా ఢీకొట్టడంతో కారు పల్టీలు కొట్టింది. కారులో ఉన్న నలుగురికి స్వల్ప గాయలు కాగా, స్థానికులు 108 ద్వారా జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కృజర్ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. స్థానికులు పోలీసు లకు సమాచారం అందించడంతో జనగామ ఎస్సైలు రాజేశ్ కుమార్, చెన్నకేశవులు, పోలీసు సిబ్బంది చేరుకొని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బోల్తా పడ్డ కారు

ABHIGNA NEET ACADEMY
NEET - 2025 LONG TERM
SPECIAL BATCH
Admissions are in Progress
Near Haritha Kakathiya Hotel, Nakkalagutta, Hanumakonda
Cell : 8309094398, 9849521513

WANTED
WARDENS
MALE : 10
FEMALE : 10
SHARADA VIDYALAYAM
HIGH SCHOOL, Parkal.
Cont :
6300947774
9652177306

ఉత్సాహంగా సైకిల్ ర్యాలీ

ఘనంగా జాతీయ న్యాయ సేవా దినోత్సవం



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జడ్జిలు, డీసీపీ, ఏసీపీ

జనగామ రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): జాతీయ న్యాయ సేవా .దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ఆధ్వర్యంలో శనివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కోర్టు నుండి ఆర్టీసీ చౌరస్తా వరకు ఆర్టీసీ చౌరస్తా నుంచి కోర్టు వరకు నిర్వహించగా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. 1995లో అమల్లోకి వచ్చిన 1987 లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్టు ప్రారంభానికి గుర్తుగా ప్రతి యేటా నవంబరు 9న జాతీయ న్యాయ సేవ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. సమాజంలో బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు అందించడంతోపాటు సంబంధిత విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జీ సి.విక్రమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పార్థసారథి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

जवाहर नवोदय विद्यालय, मामनूर जिला:वरंगल (टि.एस)
JAWAHAR NAVODAYA VIDYALAYA
MAMNOOR, WARANGAL DIST (T.S)
WALK - IN - INTERVIEW
F.No.1-1/JNV/WGL/2024-25/842 Date : 09-11-2024
Jawahar Navodaya Vidyalaya, Pensionpur, Mamnoor, Warangal District is having the following vacancies in teaching post purely against temporary vacancy on contract basis. Interested candidates can attend the Walk in Interview on 19.11.2024 from 10.00 AM to 1.00 PM at JNV Campus, Pensionpur, Thimmapur Road, Mamnoor, Warangal District. Interested candidates should attend the interview at their own cost. The candidate must bring original certificates for verification along with one set of self attested Xerox Copies.
01. PGT, Computer Science, 02. TGT, English, 03. TGT, Music Tr.
for More details please visit Vidyalaya website :
https://www.navodaya.gov.in/nvs/nvs-school/WARANGAL/en/about us/About-JNV/
Sd/- PRINCIPAL

చుక్క సత్తయ్య ఒగ్గుకళకు దిక్సూచి



మాణిక్యాపురంలో చుక్క సత్తయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

- ఆయన జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి..
- ట్యాంక్ బండ్‌పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి..
- ఇంటర్నేషనల్ నెక్స్ లెవెల్ గోల్డెన్ ఈవెంట్ చైర్‌పర్సన్ ఉపాసన

లింగాలఘణపురం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఒగ్గు కళారంగానికి మకుటం లేని మహారాజుగా వెలుగొందిన చుక్క సత్తయ్య జీవిత చరిత్రను తెలంగాణ ప్రభుత్వం భావి తరాలకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాల్లో చేర్చాలని దుబాయ్‌కి చెందిన ఇంటర్నేషనల్ నెక్స్ లెవెల్ గోల్డెన్ ఈవెంట్ చైర్‌పర్సన్ సుందర ఉపాసన అన్నారు. శనివారం లింగాలఘణపురం మండలం మాణిక్యాపురంలో ఏర్పాటు చేసిన కేంద్ర సాహిత్య నాటక అకాడమి పురస్కార గ్రహీత, ఒగ్గు కళా సామ్రాట్ చుక్క సత్తయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఉపాసన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒగ్గు కళారంగానికి చుక్క సత్తయ్య చేసిన సేవలు భావితరాలకు తెలియజేసేందుకు ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వానికి సూచించారు. అలాగే ట్యాంక్‌బండ్‌పై చుక్క సత్తయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కళాకారులు తమ హక్కులను సాధించేందుకు ఎవ్వరిని కూడా బతిమిలాడాల్సిన పనిలేదని, కొట్లాడి

మిగతా 8వ పేజీలో...

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

పోడు భూములకు శాశ్వత పట్టాలు ఇవ్వాలి

» తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ కుర్స పోచయ్య



ప్రెస్‌క్లబ్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న తుడుందెబ్బ నేతలు

వడ్డెపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీలు సాగుచేసుకుంటున్న పోడు భూములకు శాశ్వతపట్టాలు ఇవ్వాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ కుర్స పోచయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండలోని బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోచయ్యతో పాటు రాష్ట్ర కోకన్వీనర్లు సిద్దబోయిన లక్ష్మీనారాయణ, పోదెం బాబు, ఆగబోయిన రవి, గుర్రాల రవీందర్‌లు మాట్లాడారు. వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి వలస వచ్చిన లంబాడీలు తెలంగాణలో ఎస్టీలుగా చెలామణి అవుతూ ఆదివాసీల ఉద్యోగాలను కాజేయడంతోపాటు హక్కులను కాలరాస్తున్నారని దుయ్యబట్టారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో జిల్లా స్థాయి మహాసభలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సోయం రాజేందర్, పుష్పరాణి, తిరుపతి, రామ్మూర్తి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేతో సమన్యాయం

» ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ఘన్‌పూర్ మాడల్ కాలనీలో సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర సర్వేతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శనివారం ఘన్‌పూర్ మాడల్ కాలనీలో అక్కెనపల్లి అంజయ్య ఇంట్లో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. కులగణన పక్కాగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. రాజ్యాంగం ప్రసాదించిన రాయితీలు, రిజర్వేషన్లు, సబ్సిడీలు పొందని కుటుంబాలకు, ఇప్పటికే అభివృద్ధి సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందజేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కులగణనతో రాష్ట్రంలో ఉన్న ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, ఓసీలు, మైనార్టీలు ఎంతమంది ఉన్నారనే వివరాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశంలో కుల వ్యవస్థ, అంటరానితనం, సామాజిక వెనుకబాటుతనం, ఈ రోజుకు ఉన్నాయని, దేశంలో భిన్న మతాలు విశ్వాసాలు ఉన్నాయనే విషయాన్నిమరిచి ప్రధాని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే, కుల గణన సర్వేపై రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో డీపీవో నాగపూరి స్వరూప, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, ఏఈ యాసర్, రైసు మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, నాయకులు బూర్ల శంకర్, గన్ను నర్సింహులు, నీల గట్టయ్య, నీరటి ప్రభాకర్, తెల్లాకుల రామకృష్ణ, తోట సత్యం పాల్గొన్నారు.

పేద, అణగారిన ప్రజల సంక్షేమమే ధ్యేయం



లబ్ధిదారులకు వస్తువులు అందచేస్తున్న ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జస్టిస్ సుజోయ్ పాల్

న్యాయసేవాధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

హైకోర్టు జడ్జి జస్టిస్ సుజోయ్ పాల్

వరంగల్ లీగల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పేద, అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా న్యాయసేవాధికార సంస్థ పని చేస్తోందని రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ పాల్ మాట్లాడుతూ.. సమాజంలోని పేదలు, అన్నార్థులు, మహిళలు, అంగవైకల్యం కలిగిన వ్యక్తులు తదితర నిస్సహాయతకు గురైన సమూహాల కోసం న్యాయసేవాధికార సంస్థ నిరంతరం పని చేస్తోందని ఆయన అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను న్యాయసేవాధికార సంస్థ అందిస్తున్న సేవలను పేదలు, కక్షిదారులు పీడిత ప్రజలు ఉచితంగా సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి సూచించారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు అంతిమంగా పరిష్కరింపబడతాయన్నారు. సివిల్ కోర్టుల్లో మాదిరిగా పెండింగ్‌లో ఉండవని ఆయన పేర్కొన్నారు. న్యాయసేవాధికార సంస్థ అందిస్తున్న సేవలు పారా లీగల్ వలంటీర్లు కక్షిదారులకు అవగాహన కలిగించాలని జస్టిస్ పాల్ సూచించారు. అలాగే అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాలు గ్రామంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ న్యాయసేవా సంస్థ సేవలను గడప గడపకూ తీసుకువెళ్లాలని న్యాయమూర్తి సూచించారు. చట్టం ముందు అందరు సమానమనే రాజ్యంగ మౌలిక సూత్రాన్ని అమలు పరిచే విధంగా న్యాయసేవాధికార సంస్థ చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు.

రాష్ట్ర హైకోర్టు జడ్జి, జిల్లా పోర్టు పోలియో జడ్జి జస్టిస్ మౌషమి భట్టాచార్య వర్చువల్‌గా మాట్లాడుతూ.. బడుగు, బలహీనవర్గాలకు చెందిన కక్షిదారులకు కుల, మతాలకతీతంగా సమన్యాయం అందించడానికి న్యాయసేవ సంస్థ కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. న్యాయసేవాధికారి సంస్థ మెంబర్ సెక్రెటరీ సీహెచ్ పంచాక్షరి మాట్లాడుతూ.. ప్రజలకు న్యాయం అందించే ప్రక్రియను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కక్షిదారులకు వివరించాలని, న్యాయసేవా సంస్థలు అందరినీ కలుపుకొని కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సత్వర న్యాయం, సమన్యాయం న్యాయసేవాధికారసంస్థల విశిష్టతలను గ్రామ స్థాయిలో విస్తృత పరచాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగ్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా జడ్జి వివి నిర్మాలా గీతాంబ, హనుమకొండ జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి సీహెచ్ రమేష్‌బాబు, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ల సత్యశారద, పి.ప్రావీణ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయసవాధికార సంస్థల కార్యదర్శులు ఎం.సాయికుమార్, క్షమాదేశ్ పాండే, వివిధ ప్రభుత్వ ఉన్నతాధికారులు, వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల అధ్యక్షులు టి.జీవన్‌గౌడ్, ఎం.రమేష్ బాబు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సిరికొండ సంజీవ రావు, భైరపాక జయాకర్, ఉమ్మడి జిల్లాల న్యాయవాదులు, టీడబ్ల్యువో, డీఆర్‌డీఏ, మెప్మా, సఖి, భరోసా, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, డీఎంహెచ్‌వో, చైల్డ్ ప్రొటెక్షన్‌కు చెందినవారు పాల్గొన్నారు.

స్టాల్స్ ఏర్పాటు

ఉమ్మడి జిల్లాల న్యాయసేవాధికార సంస్థలు, ప్రభుత్వ సంస్థల సహకారంతో లబ్ధిపొందినవారు స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఉత్పత్తి చేసిన వివిధ వస్తువులను ఈ స్టాల్స్‌లో ప్రదర్శించారు. టీడబ్ల్యువో, డీఆర్‌డీఏ, మెప్మా, సఖి, భరోసా, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, డీఎంహెచ్‌వో, చైల్డ్‌ప్రొటెక్షన్ ద్వారా లబ్ధిపొందిన వారు తాము ఉత్పత్తిచేసిన వాటిని ఇందులో ప్రదర్శించారు.

వీల్‌చైర్లు, ట్రైసైకిల్స్ పంపిణీ

అంగవైకల్యం కలిగిన వారికి రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ సుజయ్ పాల్ చేతుల మీదుగా వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. టీడబ్ల్యువో, శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్ట్, కేఎస్‌ఎం ఫౌండేషన్ల ఆర్థిక సహకారంతో వారికి అందజేశారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాలకు చెక్కులను అందచేశారు. కేఎస్‌ఎం ఫౌండేషన్ ద్వారా రెండు ల్యాబ్ ట్యాబ్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

రేపు ములుగుకు బండి సంజయ్ రాక

ములుగు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఈనెల 11న ములుగు జిల్లా పర్యటనకు వస్తున్నారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ములుగు మండలం కన్నాయిగూడెం బ్లాక్ పరిధిలోని గ్రామాన్ని సందర్శిస్తారు. సంపూర్ణత అభియాన్ అమలు తీరును పరిశీలిస్తారు. ఈ మేరకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కాళేశ్వరంలో భక్తుల రద్దీ



మహదేవపూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర ముక్తీశ్వరస్వామి త్రివేణి సంగమ గోదావరిలో శనివారం పుణ్యస్నానాలు ఆచరించారు. గోదావరి మాతకు పాలు, పసుపు, కుంకుమ, చీర సారెలతో పూజలుచేశారు. గోదావరి మాతకు అర్పించారు. అనంతరం స్వామివారి సన్నిధానంలో కార్తీక మాసం సందర్భంగా లక్షపత్రి పూజలు, కుంకుమార్చనలు, లక్షదీపోత్సవంతో పాటు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచే కార్తీక నదీ స్నానాలు ఆచరించారు. స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా కాలసర్ప దోష నివారణ పూజలు, శని పూజలు జరిపించారు. వివిధ పూజల ద్వారా ఆలయానికి ఒక్కరోజులోనే సుమారు రూ.5 లక్షల ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు.

నిబంధనల మేరకే ఇసుక రీచ్‌ల కేటాయింపులు : ఏడీ

ములుగు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ములుగు జిల్లాలో ఇసుక రీచ్‌ల కేటాయింపులు నిబంధనల మేరకే జరుగుతున్నాయని గనులు, భూగర్భ శాఖ జిల్లా సహాయ సంచాలకుడు బి.జయరాజు తెలిపారు. 'ములుగులో ఇసుక సిండికేట్ దందా' శీర్షికన శనివారం ఆంధ్రజ్యోతి మెయిన్‌లో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. ఈమేరకు ఓ వివరణ లేఖను విడుదల చేశారు. జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్ ఆదేశాలతో భూగర్భ జలాలు, నీటిపారుదల, రెవెన్యూ, గనుల శాఖల సంయుక్త బృందం తనిఖీలు నిర్వహించి నివేదికను సమర్పించినట్టు తెలిపారు. ఎకో సెన్సిటివ్ జోన్ ప్రాంతాలకు సంబంధించిన నివేదికను జిల్లా అటవీ అధికారి సమర్పించారన్నారు. టీజీఎండీసీ అనుమతి, పర్యావరణ క్లియరెన్స్, సీఎఫ్ఈ, సీఎఫ్‌వో అనుమతులు వచ్చిన తర్వాత పెసా గ్రామ సభలు నిర్వహించి సొసైటీలకు రీచ్‌లను కేటాయించినట్టు వెల్లడించారు. ప్రస్తుతం ఎవరికీ తుది కేటాయింపులు జరపలేదని స్పష్టం చేశారు.

అడుగు దూరంలో..

» విశ్వ విజేత కిరీటానికి చేరువైన ఓరుగల్లు చెస్ దిగ్గజం

» ఐదు రౌండ్లు ముగిసే సరికి 2808.1పాయింట్లతో దూసుకుపోతున్న అర్జున్

» ఇప్పటికే చెస్ క్లాసికల్ ఫిడే రేటింగ్‌లో రెండో స్థానం

వరంగల్ స్పోర్ట్స్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : చదరంగంలో ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేస్తూ ప్రపంచఖ్యాతిని అందిపుచ్చుకోవడానికి అడుగు దూరంలో ఉన్నాడు మన ఓరుగల్లు చెస్ క్రీడా దిగ్గజం ఇరిగేసి అర్జున్. ఈ నెల 5నుంచి 12వ వరకు చెన్నైలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ స్థాయి చెన్నై గ్రాండ్ మాస్టర్స్ చెస్ టోర్నీలో 4 రౌండ్లు ఆడి వరుసగా గెలుపొందడంతో క్లాసికల్ చెస్ ఫిడే ఎల్లో రేటింగ్‌లో అర్జున్ ఇప్పటికే రెండో స్థానానికి చేరుకొని చరిత్ర సృష్టించాడు. మొత్తం 9 రౌండ్లకు గాను 4 రౌండ్లను అధిగమించి 5వ రౌండ్‌లో ఇరాన్ దేశానికి చెందిన పరహంతో ఆడి డ్రా చేసుకోవడంతో 2808.1 ఎల్లో రేటింగ్‌తో ప్రపంచస్థాయిలో రెండో స్థానంలో నిలిచాడు. ఆదివారం తమిళనాడుకు చెందిన గ్రాండ్ మాస్టర్ అరవింద్ చిదరంబరంతో 6వ రౌండ్‌లో తలపడనున్నాడు. వరల్డ్ నెంబర్ 1గా ఉన్న మాగ్నస్ కార్ల్‌సన్ 2831 తర్వాతి స్థానంలో అర్జున్ తన విజయ యాత్ర కొనసాగిస్తున్నాడు. కాగా, విశ్వ విజేతగా నిలిచేందుకునేందుకు ఓరుగల్లు ముద్దు బిడ్డ అర్జున్ అడుగు దూరంలో ఉండటంతో అర్జున్ తల్లిదండ్రులు డాక్టర్ శ్రీనివాసరావు - జ్యోతి దంపతులు ఉమ్మడి జిల్లా ప్రజలు ఈ టోర్నీలో విజయం సాధించాలని కోరుకుంటున్నారు. భారత్‌ను తన మేధోసంపత్తితో నంబర్‌వన్ చెస్ విజేతగా ఇప్పటి రికార్డు సొంతం చేసుకున్నాడు. అదే విధంగా 14ఏళ్ల వయస్సులోనే యూఏఈ అబుదాబిలో నిర్వహించిన మాస్టర్స్ అంతర్జాతీయ చెస్ టోర్నీలో 17వ స్థానంలో గ్రాండ్ మాస్టర్ హోదా దక్కించుకొని రాష్ట్రంలోనే తొలి స్వర్ణ పతకం సాధించిన ఘనుడు అర్జున్.



WANTED

★ Graduate Male Wardens Required at CBSE Residential School at Hanamkonda. Contact : 9182802926

AJW-17253

WANTED

★ Wanted Female B.Com Graduates (Studying or Completed to work in the office of CA G. Ravikumar, Chartered Accountant, Wgl. Contact Timings : 10 am to 7 pm. Cell : 7997451480, 7036088251.

AJW-199399

WANTED

★ Wanted Exp/Qualified Teachers to Teach 1st to 4th Class Maths, 1st to 2nd English. Contact Jaggruthi Public School, Ganes Nagar, Hnk. Cell 9346655886

AJW-226255

WANTED TEACHERS

★ To Teach Pre-Primary Teachers, 1st to 6th English. Wardens M/F, Vice Principal (ENG) AVS HS. Dharmaram, Wgl. Cont : 9848672108, 9848181976.

AJW-199345

WANTED PHARMACIST

★ Wanted Pharmacists with PCI Certificate Holders (FEMALE & MALE) and B.Sc Nursing Staff & GNM Staff to work in HNK. Cont : 9000505091, 8309675303

AJW-7622

WANTED

★ గ్లోబల్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీలో పనిచేయుటకు Good Looking & Well Educated Female కౌన్సిలర్స్ & డిజిటల్ మార్కెటింగ్ కోసం Male కౌన్సిలర్స్ కావలెను. Hnk. Cell : 9701444024

AJW-199050

WANTED

★ మా వృద్ధశ్రమములో తోట పని ఇంటిపని చేయుటకు 50-60 సం॥లు వయస్సు గల వారు కావలెను. మంచి జీతము, వసతి భోజనము కలదు సం॥ప్ర॥ 9492821341

AJW-199232

WANTED

★ శ్రీదేవి హాస్పిటల్‌లో పనిచేయుటకు Male/Female Computer ఆపరేటర్ Com Typist, O.T. బాయ్స్ ANM/GNM సిస్టర్స్, ఆయాలు కావలెను. సంప్రదించు సమయం : 12 pm to 8 pm రాశాటకాలనీ. M.S రెడ్డి కాంప్లెక్స్ వెనుక, హన్మకొండ. సెల్ : 8985985588

AJW-4002

WANTED

★ శ్రీ రాధమ్మ కంటి హాస్పిటల్‌లో పని చేయుటకు హాస్పిటల్ బాయ్ మరియు సిస్టర్ కావలెను. హనుమాన్ టెంపుల్ దగ్గర కాటారం రోడ్డ్ భూపాలపల్లి. సం॥ప్ర॥ 9652649226

AJW-199277

WANTED

★ ఫొటో వెడ్డింగ్ ఆల్బమ్ డిజైనింగ్ వర్క్ వచ్చి శ్రీ సూర్య డిజిటల్ స్టూడియో హన్మకొండా చైరస్తాలో పనిచేయుటకు స్త్రీలు గాని పురుషులు కానీ కావలెను. సం॥ప్ర॥ 9399340444

AJW-6752

వెంటనే కావలెను

★ పవన్ ఎలక్ట్రికల్ షాపులో పని చేయడానికి అర్జెంట్ గా వర్కర్ కావలెను. డి-మార్ట్ ప్రక్కన సుబేదారి, హన్మకొండ. సం॥ప్ర॥ 9032875606

AJW-5535

PLOT FOR SALE

★ Open plot Hunter Road విశాల్ మార్ట్‌కు ఎదురుగా Trivi School Lane, దుర్గా దేవి కాలనీ రోడ్ No.2/A, 250 గజాలు, 38 K Negotiable, Direct Owner. Cont : 7993134591

AJW-5750

PLOT FOR SALE

★ ములుగు రోడ్డు దగ్గరలో ఆరేపల్లి NSR & ప్రతిమా హాస్పిటల్‌కు దగ్గరలో & పరిసర ప్రాంతాలలో (30 kms) లోపు ప్లాట్లు మరియు భూములు అమ్మబడును / కొనబడును. సం॥ప్ర॥ : 9281141001.

AJW-4000

PLOT FOR SALE

★ వరంగల్ రామన్నపేట న్యూ బొడ్రాయి వెనుక 130 గజాల G+2 బిల్డింగ్ అమ్మబడును. సం॥ప్ర॥ 9866768876, 9866053211.

AJW-226262

PLOT FOR SALE

★ జనగామ to బచ్చన్నపేట హైవే (NH) ఫేసింగ్ 100 Feet రోడ్‌కు ఆనుకొని నార్త్ ఫేసింగ్ 239 గజాల కమర్షియల్ ప్లాట్ అమ్మకానికి కలదు. సం॥ప్ర॥ 9573689941.

AJW-226265

HOUSE FOR SALE

★ వరంగల్, శివనగర్, ఏకశిల స్కూల్ దగ్గర, H.NO.16-4-1141, G+1, 330 గ.లు EAST/NORTH Road గల ఇల్లు అమ్మబడును. సం॥ప్ర. 8374975739

AJM-12518

HOUSE FOR SALE

★ వరంగల్, శంభునిపేట, గవిచర్ల రోడ్. శేషాద్రిహిల్స్‌లో G+1 తయారుగా ఉన్న ఇల్లు అమ్మబడును. Near by 200 ఫీట్ల రోడ్ సెల్ : 7036571599

AJW-199383

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

3+2 స్కీం కలదు

HOUSE FOR SALE

★ వరంగల్ మట్టెవాడలోని రేకులపల్లి వాడలో తూర్పు ముఖముతో గల పాత ఇల్లు 113 Sqyrds పక్కా రిజిస్ట్రేషన్ గలది అమ్మబడును. సం॥ప్ర॥ 7416839492

AJW-199456

LAND FOR SALE

★ HRD ITM College 3.5 Acres with Buildings Medi Cover వెనుక 600 చ॥గ॥ ప్లాట్ శాయంపేట 80 Feet రోడ్డుకు 300 చ॥గ॥ అమ్మబడును. సం॥ప్ర॥ 9849458367

AJW-3314

LAND FOR SALE

★ L.B. నగర్ వరంగల్ లో H.No : 11-23-1375 House లో రెండు చిన్న రూములు 853 గజాల, పొ. 96-0 X వె.80-0 లు తూర్పుముఖము గలది. మహారాజా పంక్షన్‌హాల్ వెనుక రోడ్డు స్థలము అమ్మకమునకు కలదు. సం॥ప్ర॥ 9440170859.

AJW-14280

LAND FOR SALE

★ At Kazipet Near to Jubliee Market Near to STANNES SCHOOL full LRS Approved W/F 165 Sqyrds (30X56) is for Sale. Contact : 9849423294, 9985555593.

AJW-3316

COMMERCIAL SPACE FOR RENT

★ 2250 Sft fully Furnished office Space Available for Rent. NGO's Colony main Road Near Sumangali Function Hall. Cont : 9502299500, 9849155229

AJW-199457

TO-LET

★ వరంగల్ పాత బీట్ బజార్ ఫ్లైఓవర్ పిల్లర్ నెం-6 దగ్గర, 2 షెట్టర్లు గల 600 Sft గలది. ఎదైనా గోదాములకు కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥9849404363.

AJW-226253

TO-LET

★ వరంగల్ పాత బీట్ బజార్ ఫ్లైఓవర్ పిల్లర్ నెం-6 దగ్గర అన్ని వసతులు గల ఫ్యామిలీ పోర్షన్ 1st ఫ్లోర్ కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 9849404363

AJW-226254

ఇల్లు అమ్మబడును

★ భీమారం కల్లు మండువ దగ్గర మదురానగర్‌లో 160 చ॥గ॥ (W/F) ఇల్లు & ముల్కనూర్ పాలకేంద్రం దగ్గర 150 Feet ల రోడ్‌కు 1 ఎకరం భూమి అమ్మబడును. మంజునాథ్ డెవలపర్స్. సెల్ : 9182693193.

AJW-226265

కిరాయికి ఇవ్వబడును

★ శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి కాటన్ జిన్నింగ్ మిల్ షెడ్(3) గోర్రెకుంట, కరంటు సబ్ స్టేషన్ ఎదురుగా ఒక ఎకరము స్థలములో కాంపౌండ్ హాల్ గేటు బోరు 75 H.P సంగ - కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 9440170859, 9059020008.

AJW-14280

భూమి కావలెను

★ ఆయిల్ ఫామ్ సాగుకోసం రైతు సొసైటీకి 10 నుండి 50 ఎకరాలు ఖరీదుకు భూమి కావలెను. ధర ఎకరం 10 లక్షల లోపు. సం॥ప్ర॥: 9440522536, 7013226716.

AJW-199244

KIMS హాస్పిటల్ (Begumpet) Hyderabad

★ KIMS హాస్పిటల్ (HYD) కిడ్నీ స్పెషలిస్ట్ డా॥ విలక రాజేశ్ గారు ప్రతి 3వ ఆదివారం R.K. Hospital జులైవాడలో అందుబాటులో ఉంటారు. సం॥ప్ర॥ 9246890146.

AJW-199455

CHANGE OF NAME

★ I, SUGUNA BANNOTH (Old Name), H.No: 47-5-1088/A, Aakruthi Enclave, Near Agricultural Research Station, Warangal. T.G. Have Changed my Name From SUGUNA BANNOTH to SUGUNA BANOTH (New Name), W/o. BHOJA NAIK AZMEERA in all my Records

AJW-226256

CHANGE OF NAME

★ I, BHOJA AZMEERA (Old Name), H.No: 47-5-1088/A, Aakruthi Enclave, Near Agricultural Research Station, Warangal. T.G. Have Changed my Name From BHOJA AZMEERA to BHOJA NAIK AZMEERA (New Name), S/o. VALU NAIK AZMEERA in all my Records

AJW-226256

CHANGE OF NAME

★ I, PINNOJU JYOTHI D/o, NARASIMHA SWAMY(Before Marriage). Shall Hence forth be Changed as KOKKONDA PAVANI W/o. SRINIVAS (After Marriage) H.No: 2-10-93, Waddepalle Near Govt School Hanamakonda (Mdl & Dist).T.S. for all Future Purpose.

AJW-199458

WANTED

★ Urgently Required in Work in a Reputed Residential School in Hasanparthy, Physics-1,Tutors-4, P.E.T-1. Contact : 9550674705

AJW-IAS

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ 9985400013 8978510273

వరంగల్ 9985406150 9985408173

జనగామ 9866431354

మహబూబాబాద్ 9985418040

తొర్రూర్ 9985418040

నర్సంపేట 9985418040

భూపాలపల్లి 9985401232

పరకాల 9985401232

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత పరుపాటి

» కండువా కప్పి ఆహ్వానించిన మాజీ సీఎం కేసీఆర్

» పాలకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీకి షాక్

» మాజీ మంత్రి దయాకర్‌రావు ఆధ్వర్యంలో ఎర్రవెల్లిలో భారీగా చేరికలు



కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, తదితరులు

రాయపర్తి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): అధికార కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తి నియోజకవర్గంలో భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ నేత, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆధ్వర్యంలో ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలవగా.. ఆయనకు కేసీఆర్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గతంలో కేసీఆర్‌తో ఉద్యమంలో పాల్గొని మిలియన్ మార్చ్‌లో జైలుపాలైన శ్రీనివాస్‌రెడ్డి.. మారిన రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్‌లో కొనసాగారు. పాలకుర్తి నియోజకవర్గం నుంచి ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరులు సుమారు 500 మందితో కలిసి పార్టీలో చేరడం పట్ల కేసీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. మండలంలోని మైలారానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి కొంతకాలంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. పేద వర్గాల ప్రజలకు ఆసరాగా నిలుస్తున్నాడు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో అందరిలోనూ విసుగు : ఎర్రబెల్లి

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజలతో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా విసుగు చెందుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరడంతో పాలకుర్తి నియోజకవర్గంలో కొత్త ఉత్తేజాన్ని నింపుతుందని ఆకాంక్షించారున. తాము మరింత ఉత్సాహంతో పనిచేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని స్పష్టంచేశారు. హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం పూటకో కొత్త విషయాన్ని తెరపైకి తెచ్చి పబ్బం గడుపుతోందని, కుల గణన పేరిట ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలే సరైన బుద్ధి చెపుతారన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్, బిల్లా సుధీర్‌రెడ్డి, కాశీనాథం, వెంకట్‌రెడ్డి, పూస మధు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

మరిపెడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి మరిపెడ మునిసిపల్ పరిధి దేశ్యా తండా దగ్గర్లో 365 జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. మరిపెడ ఎస్సై బోలగాని సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం దేశ్యాతండాకు చెందిన భానోత్ వెంకన్న(50) శుక్రవారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై మరిపెడ బంగ్లాకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలకు గురైన క్షతగాత్రుడిని చికిత్స కోసం ఖమ్మం తరలించగా మృతి చెందారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

రైలు కిందపడి యువకుడి మృతి



సైదులు (ఫైల్)

నెహ్రూసెంటర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని రైలు కిందపడి యువకుడు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు అనంతారం సమీపంలో శనివారం చోటు చేసుకుంది. డోర్నకల్ జీఆర్పీ ఎస్సై జె.సురేష్, స్థానికులు తెలిపిన ప్రకారం... అనంతారానికి చెందిన వల్లాల సైదులు (30) ఉపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లి కూలీ... నాలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల స్వగ్రామమైన అనంతారంకు వచ్చారు. ఏం జరిగిందో.. ఏమో కానీ.. గుర్తు తెలియని రైలుకింద పడి యువకుడు వల్లాల సైదులు మృతి చెందారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలాన్ని జీఆర్పీపోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజలను మోసం చేసిన మాజీ సీఎం కేసీఆర్

• సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి



మహబూబాబాద్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ వినూత్న ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

మహబూబాబాద్ టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మహబూబాబాద్ మునిసిపాలిటీకి మాజీ సీఎం కేసీఆర్ రూ. 50 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పి జీవో నెంబరు 34 ఇచ్చి నిధులను విడుదల చేయకుండా ప్రజలను మోసం చేశారని సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారథిరెడ్డి విమర్శించారు. మహబూబాబాద్ పట్టణంలో మాజీ సీఎం కేసీఆర్ ఇచ్చిన 34 జీవో ప్రకారం రూ.50కోట్లు ఏవి? గారడీ జీవో నెంబరు 34 అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం వినూత్న ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.... 30 జనవరి 2023న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి వచ్చిన సమయంలో రూ.50 కోట్లు ఇస్తున్నట్లు ప్రకటించి జీవోలు ఇచ్చి నిధులను మంజూరీ చేయలేదని ఆరోపించారు మానుకోట మునిసిపాలిటీలో రూ.50 కోట్లు వస్తాయని 36 వార్డుల్లో 470 పనులకు టెండర్లు పూర్తి చేశారని ఇంత వరకు నిధులు రాలేదన్నారు. 2018లో నాటి పురపాలక శాఖ మంత్రి రూ. 2 కోట్లు కేటాయిస్తూ జీవో నెంబరు 367 ఇచ్చారని అవి కూడ రాకుండా కొంతమంది బీఆర్ఎస్ నాయకులు అడ్డు పడ్డారని ఆరోపించారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసి మానుకోట అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బి.నీరజ, సీపీఐ నాయకులు పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, రవి, శ్రావణ్, ఫాతిమా, వీరన్న, రవీందర్, చిదిరాల జ్ఞానేశ్వర్, రాజకుమారి, పద్మ, మంద శంకర్, నక్కనాగార్జున, విజయ్, రమేష్ పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

- కన్నుల పండుగగా అర్ధనారీశ్వరుడి పరిణయం
- ఆత్మకూరులో ముగిసిన ఆలయ పునర్నిర్మాణ వేడుకలు



ఆలయ కమిటీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో రూ.3.5 కోట్లతో పునర్నిర్మాణం చేసుకున్న శ్రీ మహాదేవస్వామి పంచలింగాల శివాలయంలో శుక్రవారం అర్ధరాత్రి అర్ధనారీశ్వరుడి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కల్యాణానికి హాజరయ్యారు. అనంతరం దేవాలయాన్ని పరిశీలించి కమిటీ బృందాన్ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ చరిత్రలో పూర్తి రాతి కట్టడంతో పునర్నిర్మాణం చేసుకున్న ఏకైక దేవాయంగా పంచలింగాల శివాయం నిలుస్తుందని అన్నారు. ఐదేళ్లు శ్రమించి దేవాయాన్ని పునర్నిర్మాణం చేశారని కొనియాడారు. ఎమ్మెల్యేతోపాటు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు, పరకాల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాదాసి శ్రీధర్, జిల్లా నాయకులు రేవూరి రణధీర్‌రెడ్డి, గుండెబోయిన శ్యామ్, మత్స్యశాఖ చైర్మన్ బయ్య తిరుపతి, బరుపట్ల కిరీటి, ఆలయ కమిటీ బృందం పాల్గొన్నారు.

పూజలు

పంచలింగాలకు శనివారం ఉదయం వేదపండితుల చేత విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం నాగబెల్లి తంతుతో పాటు మేళతాళాలు, నన్నాయి వాయిద్యాలు, మహిళల కోలాటాలు, నృత్యాలతో హరహర మహాదేవ శంభో శంకర.. ఓం నమశ్శివాయ అంటూ శివనామస్మరణతో పల్లకీసేవసేవను నిర్వహించారు.

ఈ ఉత్సవాలలో వేద పండితులు రవీంద్ర శర్మ, వరత్ వర్మ, శ్రావణ్, వర్మతోపాటు అధ్యక్షుడు వంగాల బుచ్చిరెడ్డి, ఆలయ బృందం తోట రఘు, వేవూరి దేవేందర్ రెడ్డి, సిరిపురం సంపత్, బూర కిషోర్ గౌడ్, పోగాకుల ప్రభాకర్ గౌడ్, రేవూరి జయపాల్ రెడ్డి, వంగాల భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి అందాల 'జాతర'

- పచ్చని కొండల మధ్య కొలువైన వేంకటేశుడు
- ఏటా కార్తీక మాసంలో బుగులోని సంబురం
- 14వ తేదీ నుంచి 18 వరకు జాతరకు సర్వం సిద్ధం





రేగొండ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎటు చూసినా ఎత్తైన రాతి కొండలు.. రకరకాల ఔషద మొక్కలు.. పక్షుల కిలకిలారావాల మధ్య గోవింద నామ స్మరణలు ప్రతిధ్వనిస్తుంటాయి. అలా ప్రకృతి అందాలు మేళవించిన బుగులోని గుట్టల్లో కొలువైన వేంకటేశ్వరుడు భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విలసిల్లుతున్నాడు. మరో విశేషమేంటంటే ఏటా కార్తీక పౌర్ణమి రోజు నుంచి నాలుగు రోజుల పాటు జాతర జరుగుతుంది. ఈ క్రమంలోనే ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు జాతరను వైభవంగా నిర్వహించేందుకు బుగులోని క్షేత్రం ముస్తాబవుతోంది. ఈ జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. కుటుంబాలంతా పచ్చని చెట్ల నీడన వంటలు చేసుకుని ఆనందంగా గడిపి నిద్ర చేస్తారు.

ముక్కుడి గద్ద నుంచి కొండల మధ్యకు..

బుగులోని వేంకటేశ్వర స్వామి ఆలయం తొలుత తిరుమలగిరి గ్రామ సమీపంలోని ముక్కుడి గుడి గద్ద అనే ప్రాంతంలో ఉన్నట్లు గ్రామస్థులు చెబుతారు. అక్కడ ఇప్పటికీ గుడికి సంబంధించిన ఆనవాళ్లు కనిపిస్తాయి. గ్రామంలోని రోకళ్ల శబ్దాలకు వేంకటేశ్వర స్వామి, పద్మావతి, అలివేలు అమ్మవార్లు బుగులుతో కొండ పైన ఉన్న గుహలోకి వెళ్లినట్టు చెబుతుంటారు. దీంతో స్వామి వారికి బుగులోని వేంకటేశ్వరస్వామి అనే పేరు వచ్చినట్టు గ్రామస్థుల కథనం. కాగా ముక్కుడి గుడి గద్ద వద్ద ఉన్న ఆలయం ధ్వంసమైపోగా విగ్రహాలు, స్తంభాలు కొన్ని ఇప్పటికీ ఉన్నాయి. ఇక బుగులోని పరిసరాలలో కొండను ఆనుకొని శివలింగం కూడా ఉంటుంది. ఏటా కార్తీకమాసం, శివరాత్రి సమయంలో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. కొండ పైన ఉన్న గండం దీపంలో నూనె పోసి దీపం వెలిగిస్తే గండాలు పోతాయని భక్తుల విశ్వాసం. అలాగే ఇక్కడ సమ్మక్క సారలమ్మ జాతర కూడా జరుగుతుంది. జాతరకు సమీపంలోనే సమ్మక్క, సారలమ్మల గద్దెలు నిర్మించబడి ఉంటాయి. దీంతో ఒకే దగ్గర మూడు రకాల ఆలయాలు ఉండడం భక్తుల రాకపోకలతో ఈప్రాంతంఆధ్యాత్మిక నిలయంగా విలసిల్లుతోంది.

ప్రభబండ్లు ప్రత్యేక ఆకర్షణ

బుగులోని జాతరలో ప్రభబండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. భక్తులు తమ మొక్కులు చెల్లించడానికి ఏనుగు, మేక, గుర్రం వాహనాలను తయారు చేసి డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా వస్తారు. మేకపోతులతో బండ్లను కట్టుకొని స్వామివారి ప్రతిమలను ఊరేగింపుగా జాతరకు తీసుకువస్తారు.

14 నుంచి 18 వరకు జాతర

బుగులోని జాతరలో భాగంగా 14వ తేదీన ఉదయం స్వామివారిని ఊరేగింపుగా కొండ పైకి తీసుకువస్తారు. అదే రోజు సాయంత్రం స్వామివారి కల్యాణం నిర్వహిస్తారు. 15వ తేదీన ఉదయం అభిషేకం, దర్శన కార్యక్రమాలు జరుగుతాయి. 16వ తేదీన స్వామి వారికి నిత్య పూజలు. దర్శనాలు ఉంటాయి. అనంతరం ఏనుగ, గుర్రం వాహనాలు తిరుగుతాయి. 17వ తేదీన నిత్య పూజలు మొక్కుబడులు చెల్లిస్తారు. 18వ తేదీన ఉదయం నిత్య పూజలు మొక్కులు చెల్లించిన తర్వాత మేళతాళాలతో ఉత్సవ విగ్రహాలను గ్రామానికి తరలిస్తారు.



ఆధ్యాత్మికం

రమణీయంగా కనిపిస్తున్న బుగులోని కొండలు

భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాం

రొంటాల వెంకటస్వామి, జాతర చైర్మన్



బుగులోని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాం. రవాణా సౌకర్యంతో పాటు జాతర పరిసరాలలో మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశాం. పలు గ్రామాలకు చెందిన పారిశుధ్య సిబ్బందితో జాతర పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ చల్లేలా ఓ ప్రణాళిక రూపొందించాం.

నాటి కేసరి సముద్రమే.. నేటి కేసముద్రం



కేసముద్రం బోర్డు

కేసముద్రం.. మహబూబాబాద్ జిల్లాలోని ఈ ఊరిపేరు విన్నవారిలో కొందరు అమాయకంగా.. మరికొందరు వ్యంగంగా.. 'మీ ఊళ్లో సముద్రంలో ఉందా?' అని అడుగుతుంటారు. కానీ ఈ ఊరిపేరుకు ఓ చరిత్రే ఉంది. ఇప్పటి విలేజి కేసముద్రం కాకతీయుల నాటిదంటే నమ్ముతారా? నిజమే కాకతీయ వంశంలోని మొదటి ప్రోలరాజు(క్రీ.శ.1055-1075)కు అరికేసరి, అరిగజకేసరి బిరుదులుండేవి. ఆయన పాలనలో ఈ ఊరిలో ఊరచెరువు తవ్వించిన ప్రోలరాజు తన బిరుదు 'కేసరి' పదం కలిసొచ్చేలా ఆ చెరువుకు

• ఆ పేరెలా వచ్చిందంటే!

'కేసరి సముద్రం'గా నామకరణం చేసినట్టు చారిత్రక ఆధారాలున్నాయి. కాకతీయుల 'ట్యాంకు టెంపుల్ టౌన్' పార్ములాతో ఈ చెరువుకు అనుబంధంగా శివాలయం నిర్మించారు. అయితే నాటి 'కేసరి సముద్రం' కాలక్రమంలో 'కేసముద్రం'గా మారినట్టు చరిత్రకారులు చెబుతున్నారు. ఇక 1980 వరకు కలిసి ఉన్న చారిత్రక గ్రామం ఆ తర్వాత 'కేసముద్రం విలేజ్'గాను, రైల్వేస్టేషన్ ఉండడంతో కేసముద్రం స్టేషన్'గా విడిపోయి రెండు గ్రామపంచాయతీలుగా మారింది. అయితే ఇప్పటికీ ఈ రెండు గ్రామపంచాయతీలు రెవెన్యూ శాఖలో మాత్రం ఒకే గ్రామం 'కేసముద్రం'గానే పేర్కొంటుండటం గమనార్హం.

- కేసముద్రం

సందడిగా టెక్నోజియాన్

- ఆవిష్కృతమవుతున్న సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలు

హనుమకొండ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నిట్‌లో టెక్నోజియాన్-24లో భాగంగా శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ సాంకేతిక అంశాల్లో పలు ఈవెంట్లు జోరుగా సాగాయి. వీటిల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచేందుకు తీవ్రస్థాయిలో పోటీ పడ్డారు. తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. ప్రతీ ఈవెంట్ ఒక కొత్త సాంకేతికతను ఆవిష్కరించాయి. కొన్ని మానవీయ స్పర్షకు ప్రతీతకగా నిలిచాయి. మరికొన్ని విద్యార్థుల్లో అంతర్గతంగా దాడి ఉన్న సృజనాత్మకతను తట్టి లేపాయి. వాటిలో మచ్చుకు కొన్ని..

ఫీల్ ద పెయిన్

ఇది ఒక అద్భుతమైన ఈవెంట్. టెక్నోజియాన్‌లో మొదటి సారి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సొసైటీ ప్రదర్శించింది. సాధారణంగా స్త్రీలు బహిష్టు సమయంలో ఆ మూడు రోజులు విపరీతమైన నొప్పితో బాధపడతారు. అదే బాధను పురుషులకు కూడా అనుభవంలోకి తీసుకువస్తే స్త్రీలు పడే బాధేమిటో వారికి అర్థమవుతుందన్న భావనతో ఈ ఈవెంట్‌ను ప్రదర్శించారు. ఒక కంట్రోల్ ప్యానెల్ ద్వారా వైర్లు తలిగించిన గ్యాడ్జెట్‌ను పురుషుల పొత్తకడుపు వద్ద బిగిస్తారు. తర్వాత కంట్రోల్ ప్యానెల్ ద్వారా విద్యుత్ ఫ్రీక్వెన్సీని క్రమంగా పెంచుతున్నప్పుడు ఈ గ్యాడ్జెట్ కలిగించే ఒత్తిడి స్త్రీలు బహిష్టు సమయంలో పొందే బాధను పురుషులకు అనుభవంలోకి తీసుకు వస్తుంది. టీం లీడర్ రాకేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఫీల్ ద పెయిన్ ఈవెంట్‌లో విద్యార్థులు అసక్తిగా పాల్గొని ఆ బాధను అనుభవించడం కనిపించింది.

సికాడ

ఇదొక వినూత్నమైన ఈవెంట్. రకరకాల పజిల్స్‌ను విద్యార్థుల ముందు ఉంచుతారు. వారు ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా వాటిని చాకచక్యంగా పరిష్కరించాలి ఉంటుంది. ఎవరైతే సమర్థవంతంగా వాటిని పరిష్కరిస్తా రో వారికి బహుమతులు ఉంటాయి.

లెట్ థెమ్ కుక్

ఇది విద్యార్థుల ప్రతిభకు పట్టం కట్టే ఈవెంట్. కుక్ అనగానే ఏదో వంట అనుకునేరు. కొన్ని చీటీలపై వివిధ రసాయనిక పదార్థాల పేర్లు రాసుంటాయి. ఈవెంట్‌లో పాల్గొనేవారు అందులో ఒక చీటి తీసి ఆ రసాయినిక పదార్థం ఇంకెన్ని రూపాల్లో ఉంటుందో ఒక పేపర్‌పై రాయాలి. ఎవరు ఎక్కువ రాస్తారో వారే విజేత. వారికి ప్రైజ్‌మనీ కూడా ఉంటుంది. కెమిస్ట్రీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఈవెంట్ కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నది.

బ్రిడ్జి ఫ్యాబ్రికో

సివిల్ ఇంజనీరిగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఈవెంట్ విద్యార్థుల సృజనాత్మకతకు అద్దంపటేలా ఉంది. ఈ ఈవెంట్‌లో పాల్గొనే వారికి కొన్ని వెదురుపుల్లలు, స్ట్రాలు, అడెసివ్స్ ఇస్తారు. వీటి సాయంతో నిర్ణీత సమయంలో మూడు అడుగుల వెడల్పు, పది సెంటీమీటర్ల ఎత్తుతో తమకు తోచిన డిజైన్లతో స్ట్రక్చర్స్ (కట్టడాలను) రూపొందించాలి. ఎవరో వినూత్నమైన డిజైన్‌తో సృజనాత్మకత ఉట్టిపడేలా స్ట్రక్చర్స్ రూపొందిస్తారో వారే విజేత. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం కనిపించింది.

ఫోరెన్సిక్ ఇన్వెస్టిగేషన్

విద్యార్థుల మేధాశక్తి, నిశిత పరిశీలనను అద్దంపట్టే ఈవెంట్ ఇది. అందు బాటులో ఉన్న ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటేనే తమ మేధాశక్తితో ఒక హత్యా సంఘటనలోని నిందితులను గుర్తించడం ఈవెంట్ ప్రత్యేకత. ముగ్గురు హంతకులు ఒక హత్యకు పాల్పడతారు. హత్యకు సంబంధించిన క్లూస్ అందుబాటులో ఉంటాయి. ఈవెంట్‌లో పాల్గొనే విద్యార్థులు ఆ క్లూస్ ఆధారంగా పరిశోధన చేయాలి. ఇన్వెస్టిగేషన్‌లో ఎదురయ్యే అడ్డంకులను ఒక్కొక్కటిగా ఛేదిస్తూ హంతకులను పట్టుకు న్నవారు విజేతలుగా నిలుస్తారు. బయోటెక్నాలజీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఈవెంట్‌లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫ్యూచర్ మేనేజర్

ప్రస్తుతం అంతా కార్పొరేట్ సంస్థల రాజ్యం. ఈ సంస్థల్లో కొలువు సంపాదించడమే కాదు.. అందులో రాణించాలన్నా ప్రతిభతో పాటు అన్నిటినీ ఆకళింపు చేసుకొని దూసుకుపోయే తెలివి, తెగువ కూడా ఉండాలి. ఒక సంస్థలో మేనేజర్‌గా రాణించాలంటే వేటి విషయంలో నైపుణ్యాలను ఎలా పెంచుకోవాలో నేర్చుకునే అవకాశం ఈవెంట్ కల్పిస్తోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు. ఇందులో పాల్గొని విజేతలుగా నిలిచివారికి బహుమతులుంటాయి.



మెటలర్జికల్ ఈవెంట్‌లో పాలొన్న విద్యార్థులు

చిన్నారుల రోబోటిక్స్

టెక్నోజియాన్‌లో పాఠశాల విద్యార్థులకు కూడా అవకాశం కల్పించారు. భావి ఇంజనీర్లు అయిన ఈ చిన్నారులు తాము స్వయంగా రూపొందించిన రోబోటిక్స్ ఎగ్జిబిట్లను ఇందులో ప్రదర్శించారు. వీటిని టెక్నోజియాన్‌కు హాజరైన విద్యార్థులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. వాటి ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులు రోబోలతోపాటు ఇతర సైన్స్ ఎగ్జిబిట్లను కూడా ప్రదర్శించారు. అంబేద్కర్ లర్నింగ్ హాల్ వద్ద ఈ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇదే చోట మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు తాము రూపొందించిన వివిధ రకాల మోటారు వాహనాలు కూడా విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ డిజైన్లలో, శ్రేణుల్లో ఉన్న ఈ వాహనాలు వేటికవే ప్రత్యేకతను కలిగి ఉన్నాయి.

ఆకట్టుకున్న ల్యాబ్రింత్ ఈవెంట్

ల్యాబ్రింత్ ఒక లేజర్ బీం ఈవెంట్. ఒక గదిలో లేజర్ బీమ్‌లను ప్రసరింపచేస్తారు. విద్యార్థులు ఈలేజర్ కిరణాలకు తగలకుండా వాటిని దాటుకుంటూ నిర్దేశిత లక్ష్యాన్ని దాటాలి. వారినే విజేతలుగా ప్రకటిస్తారు. ఈవెంట్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నది. పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అవి ఇవీ..

మరికొన్ని ఈవెంట్లు కూడా విద్యార్థుల ప్రతిభకు పదునుపెట్టేలా ఉన్నాయి. సరికొత్త విషయాలను నేర్చుకునేందుకు వేదికలుగా నిలుస్తున్నాయి. మ్యాథమెటికల్ సొసైటీ ఏర్పాటు చేసిన డేటా సైన్స్ క్వెస్ట్ విద్యార్థుల్లోని గణిత జ్ఞానాన్ని పరీక్షించేందుకు ఒక కొలమానంగా ఉంది. ఫొటోగ్రఫీ రిక్రియేటింగ్ క్లబ్ ది మూమెంట్ అనే ఈవెంట్, క్విజ్ క్లబ్ ఆధ్వర్యంలో సికాడా, కేబీసీ ఈవెంట్లు సైతం టెక్నోజియాన్‌లో హైలైట్స్‌గా నిలుస్తున్నాయి. అంబేద్కర్ లెర్నింగ్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో మెకానికల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాహన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇన్నోవేషన్ గ్యారెజ్ నిర్వహిస్తున్న ఐడియాథాన్ అత్యంత ఆదరణ పొందిన ఈవెంట్లలో ఒకటిగా నిలుస్తున్నది. సివిల్ ఇంజనీరింగ్ సొసైటీ ప్రైమవేరాపై వర్క్‌షాపు నిర్వహిస్తోంది.

విశ్వవిజ్ఞాన వేదిక టెక్నోజియాన్

- సృజనాత్మకతను పెంచుకునేందుకు అవకాశం

హనుమకొండ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): వరంగల్ నిట్‌లో నిర్వహిస్తున్న టెక్నోజియాన్-24 విశ్వవిజ్ఞాన వేదికకు ప్రతీకగా నిలుస్తున్నదని ఇందులో పాల్గొంటున్న విద్యార్థులు అభిప్రాయపడ్డారు. టెక్నోజియాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ ఈవెంట్లు కొత్త ఆలోచనలను కలిగిస్తున్నాయని, సరికొత్త విషయాలను తెలుసుకునేందుకు అవకాశం కలిగిస్తున్నాయన్నారు. టెక్నోజియాన్‌లో పాల్గొన్న కొందరు విద్యార్థుల మనోగతం ఇలా..

కొత్త విషయాలను తెలుసుకుంటున్నాం..

అనూష, కెమిస్ట్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థి



టెక్నోజియాన్ ద్వారా సాంకేతికతపరంగా సరికొత్త విషయాలను తెలుసుకుంటున్నాం. ఇతర కళాశాల నుంచి విద్యార్థులు వారు రూపొందించిన ఎగ్జిబిట్ల ద్వారా స్ఫూర్తి పొందుతున్నాం. ఇక్కడ ప్రదర్శిస్తున్న నూతన ఆవిష్కరణలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇలాంటి వేడుకల్లో టెకీలు తప్పకుండా పాల్గొనాల్సిన అవసరం ఉంది.

ఈవెంట్లు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి..

కావ్యాంజలి, మెటలర్జికల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్



టెక్నోజియాన్-24లో ప్రదర్శిస్తున్న ఈవెంట్లు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. వివిధ విభాగాల ద్వారా ప్రదర్శిస్తున్న ఈవెంట్లు వేటికవే ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అద్దం పడుతున్నాయి. టెక్నోజియాన్ ఒక విశ్వవిజ్ఞాన వేదిక. ఇందులో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా..

ఎక్కువ ఈవెంట్లు ప్లాన్ చేయడం బాగుంది

త్రిష, సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్



గతంలో కన్నా ఈసారి ఎక్కువ ఈవెంట్లను ప్లాన్ చేయడం బాగుంది. ఈ సారి 50కిపైగా ఈవెంట్లను నిర్వహిస్తున్నారు. వీటిలో చాలా వరకు కొత్తవి ఉండడం విశేషం. గతంలో కన్నా ఈసారి ఈవెంట్ల నిర్వహణకు బడ్జెట్ కూడా చాలినంత కేటాయించారు. ఇందువల్ల ఎక్కువమంది విద్యార్థులు పాల్గొనేందుకు అవకాశం ఏర్పడింది.

ఆలోచనలకు పదును పెట్టేలా ఈవెంట్లు

శ్రావ్య, బయోటెక్నాలజీ ఫైనల్ ఇయర్



టెక్నోజియాన్‌లో నిర్వహిస్తున్న ఈవెంట్లలో ఎక్కువ భాగం ఆధునాతన సాంకేతికతను ప్రతిబింబించేలా ఉన్నాయి. చాలా ఈవెంట్లు ఇటీవల కాలంలో చోటు చేసుకున్న సరికొత్త సాంకేతికతలను జోడించి రూపకల్పన చేసినవే. వీటిలో పాల్గొన్న విద్యార్థుల్లో పోటీతత్వం పెరగనున్నది. టెక్నోజియాన్‌లో పాల్గొనడం ద్వారా ఒక కొత్త లోకాన్ని చూస్తున్నట్టు అనిపిస్తోంది.

సరికొత్త భారతం ఆవిష్కృతం

వంశీక్రిష్ణ, బయోటెక్నాలజీ ఫైనల్ ఇయర్



టెక్నోజియాన్‌కు వివిధ రాష్ట్రాల నుంచి విభిన్న సంస్కృతులకు చెందిన విద్యార్థులు హాజరుకావడంతో వరంగల్ నిట్‌లో సరికొత్త భారతం ఆవిష్కృతం అయినట్లు అనిపిస్తోంది. ఈవెంట్లో పాల్గొంటున్న విద్యార్థులు ఒకరికొకరు మమేకం అవుతున్నారు. వివిధ అంశాలపై చర్చించుకుంటున్నారు. తెలియని విషయాలు తెలుసుకంటున్నారు.

ప్రసంగాలు ఆకట్టుకునేలా ఉన్నాయి

మనోజ్‌కుమార్ రెడ్డి, బయోటెక్నాలజీ ఫైనల్ ఇయర్



బయోటెక్నాలజీలో భాగంగా ఈవెంట్లతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో ఏర్పాటుచేసిన ప్రసంగాలు ఆకట్టుకునేలా, ఆలోచింప చేసేవిలో ఉన్నాయి. ప్రముఖులు తమరంగాల్లో రాణించిన తీరు స్ఫూర్తిదాయకంగా ఉంది. వర్క్‌షాపులు, చర్చాగోష్టులు, క్విజ్‌లు కూడా తెలియని ఎన్నో విషయాలను తెలుసుకునేందుకు దోహదం చేస్తున్నాయి. ఈ టెక్నోజియాన్‌లో పాల్నోడం మరుపురాని అనుభూతి

ఆకట్టుకున్న డ్రోన్ వెలాసిటీ ఈవెంట్



నిట్ క్యాంపస్‌లో రాత్రి వేళ నిర్వహించిన డ్రోన్ వెలాసిటీ ఈవెంట్

హనుమకొండ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ నిట్‌లో నిర్వహిస్తున్న టెక్నోజియాన్-24లో భాగంగా శనివారం రాత్రి లైట్ల వెలుగుల్లో నిర్వహించిన డ్రోన్ వెలాసిటీ ఈవెంట్ హైలెట్‌గా నిలిచింది. ఈ ఈవెంట్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నిట్ క్యాంపస్‌లోని రోబోటిక్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఈవెంట్‌ను నిర్వహించారు. రాత్రి వేళ విద్యుత్ దీపాలతో రన్‌వేను ఏర్పాటు చేశారు. విద్యార్థులు రిమోట్ కంట్రోల్ ద్వారా రోబోటిక్ డ్రోన్‌ను ఈ రన్‌వే దాటి వెళ్లకుండా నిర్ణీత సమయంలో గమ్యస్థానానికి చేర్చాలి. తక్కువ సమయంలో వేగంగా నిర్ణీత గమన్యానికి చేరినవారిని విజేతలుగా నిర్ణయించారు. విద్యార్థులు ఈ ఈవెంట్‌లో పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగా, ఆదివారంతో టెక్నోజియన్ ముగుస్తుంది. శనివారం నిర్వహించిన ఈవెంట్లే ఆదివారం కూడా కొనసాగుతాయి. సాయంత్రం 4 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుంది. ఆదివారం నాడు నిర్వహించే ముఖ్యమైన ఈవెంట్లలో ఎస్నేప్ రూం, ప్రొడక్ట్ లాంచ్, ఇన్నోకేమ్ ఉన్నాయి.

నిర్దేశిత లక్ష్యం దిశగా భవిష్యత్‌ను నడపండి..

- పక్కా ప్రణాళికతోనే విజయం
- మ్యాథ్స్‌స్కేర్ వ్యవస్థాపకుడు డాక్టర్ గజేంద్ర పురోహిత్
- గెలుపు నమస్తత్వం ఉండాలి.. అప్పుడే ఆశించిన ఫలితం
- మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ తనూ జైన్

హనుమకొండ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమ నిర్దేశిత లక్ష్యం దిశగా భవిష్యత్‌ను నడిపించాలని మ్యాథ్స్‌స్కేర్, మోటివేషన్ స్పీకర్ గజేంద్ర పురోహిత్ పిలుపునిచ్చారు. టెక్నోజియాన్-24లో భాగంగా శనివారం రెండు అతిథి ప్రసంగాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా గజేంద్ర పురోహిత్ 'మీ భవిష్యత్తు మీ ఉద్దేశ్యంతోనే నడిపించడీ' అనే ఇతివృత్తంతో చేసిన ప్రసంగం విద్యార్థుల్లో స్ఫూర్తి నింపింది. విద్యార్థులు పక్కా ప్రణాళికతోనే ఆశించిన విజయాన్ని పొందగలుతారన్నారు. తమ భవిష్యత్తు ఎలా ఉండాలనేది నిర్ణయించుకోవలసింది విద్యార్థులే అన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం తపన, నిర్దిష్టమైన ప్రణాళిక, నిరంతర కృషి అవసరం అన్నారు. ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థులు తమ నాలుగేళ్లను ఎలా ఉపయోగించుకోవాలో గజేంద్ర పురోహిత్ వివరించారు. మొదటి సంవత్సరంలో విద్యార్థులు తమ అవసరాలు, లక్ష్యాన్ని ప్లాన్ చేసుకోవాలి, రెండో సంవత్సరంలో విద్యార్థులు సర్టిఫికేషన్ కోర్సులు, ఇంటర్న్‌షిప్‌లకు సిద్ధం కావాలి, తమ ప్రొఫైల్‌ను, రెస్యూమ్‌ను నిర్మించుకోవాలి, వివిధ పోటీల్లో పాల్గొనాలి, మూడో సంవత్సరంలో పూర్తిగా చదువుపైనే దృష్టి పెట్టాలి, చివరి సంవత్సరంలో భవిష్యత్తు కోసం సిద్ధం కావాలి అని సూచించారు. విద్యార్థులు వ్యక్తిగత ఎదుగుదల కోసం రూపొందించుకోవలసిన కొన్ని కార్యకలాపాలపై ఆయన సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు పురోహిత్ సమాధానాలు ఇచ్చారు.



విద్యార్థులతో సెల్ఫీ దిగుతున్న డాక్టర్ గజేంద్ర పురోహిత్

వారు వెలిబుచ్చిన సందేహాలను తీర్చారు. పురోహిత్ భావోద్వేగ ప్రసంగం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నది.

రెండో అతిథి స్పీకర్ అయిన మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ తనూ జైన్ చేసిన ప్రసంగం కూడా విద్యార్థులను ఉర్రూతలూగించింది. నమస్తే వరంగల్ పేరుతో ఆమె చేసిన స్ఫూర్తిదాయక ప్రసంగాన్ని విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. విద్యార్థులు గెలుపు మనస్తత్వాన్ని పెంపొందించుకోవలసిన అవసరాన్ని డాక్టర్ తనూ జైన్ నొక్కి చెప్పారు. విద్యార్థులు తాము తీసుకునే ప్రతీ చర్య ఒక చేతన నిర్ణయంగా ఉండాలన్నారు. ప్రారంభ స్టార్టర్స్ మాత్రమే గెలుస్తారని, ప్రారంభ విజేతలే సాధకులవుతారని ఆమె అన్నారు. అందివచ్చిన అవకాశాలను వదులు కోవద్దని, పని చేయడం విజయంగా భావించాలని కూడా ఆమె అన్నారు. అలాగే విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. సందేహాలను నివృత్తి చేశారు.

న్యూస్ బాక్స్



గోశాలలో పూజలు చేస్తున్న రవీందర్

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు మంచాల రవీందర్

జనగామ రూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు మంచాల రవీందర్ అన్నారు. గోపాష్టమి సందర్భంగా శనివారం విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) ఆధ్వర్యంలో మండలంలోని చంపక్‌హిల్స్ న్యూ క్రియేషన్ పాఠశాలలో గోశాలలో హిందువులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ గోవులను పూజిస్తే 33 కోట్ల దేవతలను పూజించినట్లేనని గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో బాలరాజు, చంద్రశేఖర్, కిరణ్మయి, దేవాలక్ష్మి, శైలజ, బాను, జవహరు పాల్గొన్నారు.



హోమపూజ జరిపిస్తున్న పూజారులు

వైభవంగా హోమపూజ

చిలుపూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని చిలుపూర్ గుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి దేవాలయంలో హోమపూజను నిర్వహించారు. శనివారం ఆలయంలో చేపట్టిన హోమ పూజకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్, ఆలయ అభివృద్ధి శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్ రావు, జనగామకు చెందిన రంగోళి ఆర్టిస్ట్ పెద్ది కుసువ -నాగరాజు, ఈవో భాగం లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, రికార్డ్‌అసిస్టెంట్ వీరన్న పాల్గొన్నారు.



జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థితో ప్రిన్సిపాల్, పీడీ


జాతీయ పోటీలకు ఎంపిక

జనగామ కల్చరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు జనగామ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు శనివారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జనగామ నుంచి ఫెన్సింగ్ అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాలలో మొత్తం 11 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అండర్-14 విభాగంలో గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి జి.గౌతమ్ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. గౌతమ్ ఈనెల 12, 13, 14 తేదీల్లో జమ్ము కాశ్మీర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. గౌతమ్‌ను ప్రిన్సిపాల్‌తోపాటు పీఈడీ ఎ.కిషన్, వేణు, వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు గౌడ్, కె.వేణుమాధవ్ అభినందించారు.

కరాటేలో కాంస్య పతకం



చిలుపూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వంగాలపల్లికి చెందిన నూనె శివకుమార్ కరాటేలో కాంస్య పతకం సాధించాడు. శుక్రవారం గోవాలో జరిగిన ప్రపంచ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించగా, కట విభాగంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి శివకుమార్ పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభను కనబరచి కాంస్యం సాధించాడు. దీంతో పలువురు ఆ యువకుడిని పలువురు అభినందించారు.



పొదుపు చెల్లింపులో జాప్యమేల?

జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల ఆవేదన

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): పొదుపు డబ్బులు చెల్లింపులో జాప్యంపై ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. 25 నుంచి 35 ఏళ్ల ఉద్యోగం చేసి నెలనెలా పిల్లల అవసరాల కోసం పొదుపు చేసుకున్న డబ్బులు కూడా ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదని జిల్లాకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులు వాపోతున్నారు. ప్రభుత్వం అందించే బెనిఫిట్స్ ఇవ్వడంలో ఆలస్యం అవుతున్నదంటే కొంత అర్థం ఉందని, మేము వేతనాల నుంచి పొదుపు చేసుకున్న సొమ్ములు ఇవ్వడంలో జాప్యం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. పదవీ విరమణ చేసి 8నెలల నుంచి ఏడాది అవుతున్నా ఇంకా డబ్బులు కోసం ఎదురుచూపులు తప్పడం లేదని వాపోతున్నారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులు పదవీ విరమణ చేసిన వారికి రావాల్సిన బెనిఫిట్స్ సకాలంలో రాడంలేదని పేర్కొంటున్నారు. జీపీఎఫ్(జనరల్ ప్రావిడెంట్ ఫండ్), టీఎస్ జీఎల్(తెలంగాణ స్టేట్ జనరల్ లైఫ్ ఇన్సూరెన్స్) తదితర బిల్లులు రిటైర్ అయిన ఆరు నెలల నుంచి ఏడాది కావస్తున్నా రావడం లేదని చెబుతున్నారు. నెలనెలా పొదుపు చేసుకుని దాచుకున్న ఈ డబ్బులను రిటైర్ అయిన వెంటనే ఇవ్వాల్సి ఉండగా తీవ్ర జాప్యం చేస్తుండడంపై మండిపడుతున్నారు. ఉద్యోగులు తమ సర్వీస్ కాలంలో వారు పొందే వేతనం నుంచి నెల నెలా కొంత మొత్తం పిల్లల చదువులు, పెళ్లిళ్ల, తదితర అవసరాల కోసం పొదుపు చేసుకుంటారు. మూడు నాలుగేళ్లుగా ఇలాగే ఆలస్యం అవుతున్నాయని జిల్లాకు చెందిన రిటైర్డ్ ఉద్యోగులు పేర్కొంటున్నారు.

‘వర్గీకరణ మాటపై సీఎం నిలబడాలి’

లింగాలఘణపురం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేయడంలో రాష్ట్రం ముందుంటుందని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి తన మాటకు కట్టుబడి ఉండాలని ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ కోరారు. శనివారం లింగాలఘణపురంలో జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నూతన కమిటీ నియామకాల సమీక్షా సమావేశం జరిగింది. సండెన రవీందర్ అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి మందకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వర్గీకరణ అమలు చేయకుండా 11వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు తీరని ద్రోహం చేశారన్నారు. వర్గీకరణ అమలు కోసం డిసెంబరు 21న లక్షలాది మందితో హైద్రాబాద్‌లో మాదిగల ధర్మయుద్ధ ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ నాయకులు బొడ్డు దయాకర్, వేల్పుల సూరన్న, పైసా రాజశేఖర్, గడ్డం సోమరాజు పాల్గొన్నారు.

- స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఎస్సీ రిజర్వేషన్లకు చట్టబద్ధత డిమాండ్‌తో డిసెంబరు 21న నిర్వహించే ధర్మ యుద్ధ మహాసభ విజయవంతం చేయాలని ఎంఎస్పీ నాయకులు మంద కుమార్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ, వేల్పుల వీరన్న మాదిగ పిలుపునిచ్చారు. శనివారం స్టేషన్ ఘన్‌పూర్‌లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి వర్గీకరణ చేస్తామని సీఎం అసెంబ్లీలో చెప్పి, నాలుగు నెలలవుతున్నా ఎలాంటి అడుగు పడలేదన్నారు. సమావేశంలో నాయకులు చాడ ఏలియా, జి.కిషోర్, దండోరా జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్, ఉదయకిరణ్, బి.మహేష్, మంద శ్రీనివాస్, ఎన్.నాగరాజు, ఎ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘణపురంలో సమావేశమైన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

ఎంఎస్‌పీ మండల కమిటీ ఎన్నిక

స్టేషన్ ఘన్‌పూర్ మండల ఎంఎస్పీ నూతన కమిటీని సమావేశంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాదె శ్రీధర్, అధికార ప్రతినిధిగా గాదె భాస్కర్, ఉపాధ్యక్షుడిగా జె.స్వామి, ప్రధాన కార్యదర్శిగా చేపూరి బాలస్వామి, కార్యదర్శిగా జోగు బాబు ఎన్నికయ్యారు. ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా గుర్రం నవీన్, అధికార ప్రతినిధిగా మంద ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా గాదె నరేష్, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా పి.అరుణ్‌కుమార్, అధికార ప్రతినిధిగా గాదె శివాజీ ఎన్నికయ్యారు.

జిల్లాలో ప్రారంభమైన కులగణన



వెంకటేశ్వర్లపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న ఈడీ



రేగడితండాలో స్పెషల్ ఆఫీసర్ రాధాకిషన్ సర్వే



నర్మెటలో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

చిలుపూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కులగణన శనివారం ఆరంభమైంది. ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత కోరారు. శనివారం వెంకటాద్రిపేట, చిలుపూర్, వెంకటేశ్వర్లపల్లి, రాజవరం గ్రామాల్లో సర్వేను ఆమె పరిశీలించారు. మాధవీలత మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ప్రతీ ఇంటిని సందర్శించి డేటా ప్రకారం వారి వివరాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీవో శ్రీపాద మధుసూదన్, డీటీ రామారావు, ఎమ్మారై కలువల శ్రీనివాస్ పాల్గొన్నారు.

- బచ్చన్నపేట: సర్వేకు ప్రజలు సహకరిస్తూ వివరాలు వెల్లడిస్తున్నారని మండల స్పెషల్ ఆఫీసర్ రామారావు నాయక్ తెలిపారు. మండలంలో 680 కుటుంబాలను సర్వే చేశామన్నారు. గోపాల్‌నగర్ సర్వేలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో మల్లిఖార్జున్ పాల్గొన్నారు.
- జఫర్‌గఢ్: తిమ్మంపేటలో కొనసాగుతున్న సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రాధాకిషన్, ఎంపీడీవో సుమన్ పరిశీలించారు.
- నర్మెట: మండలంలోని 17 గ్రామాల్లో మొదటి రోజు 385 ఇళ్ల సర్వే చేశారు. మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్, తహసీల్దార్ రామానుజచారి, ఎంపీడీవో అరవింద్ సర్వేను పరిశీలించారు. కన్నెబోయినగూడెంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ పరిశీలించారు.
- లింగాలఘణపురం: మండల వ్యాప్తంగా సర్వే ప్రారంభమైంది. ఎన్యుమరేటర్లు వివరాలను వెల్లడించారు. స్థిర చరాస్తుల విషయాలను వెల్లడించకుండా గోప్యతను పాటించారు. సర్వేతీరును ఉన్నతాధికారులు నిశితంగా పర్యవేక్షించారు.

కొమ్మూరిని కలిసిన నాయకులు



జనగామ రూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ ఇస్మాయిల్, జనరల్ సెక్రటరీగా సయ్యద్ జబ్బర్, కోశాధికారిగా అఫ్జల్, ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు శనివారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జఫర్ షరీఫ్, హర్షద్ ఉల్ రహమాన్ పాల్గొన్నారు.

సీజేఐటీలో ఫ్రెషర్స్ పార్టీ

జనగామ కల్చరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): యశ్వం తాపురం క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల (సీజేఐటీ)లో శనివారం బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ జరిగింది. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులుపై చదువులు కొనసాగిస్తూ, నిరంతరం కష్టపడుతూ సమాజం గర్వించదగ్గ ఇంజనీర్లుగా తయారు కావాలన్నారు. నేర్చుకున్న జ్ఞానాన్ని దేశాభివృద్ధికి వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు డ్యాన్స్‌లతో అలరించారు.



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

కవులకు నిలయం ఈ ప్రాంతం

పాలకుర్తి,నవంబరు9(ఆంధ్రజ్యోతి): పాలకుర్తి ప్రాంతం కవులకు నిలయమని ప్రముఖ రచయిత్రి బండి ఉష అన్నారు. శనివారం పాలకుర్తి, వల్మిడి, బమ్మెర, గూడూరు గ్రామాలను సందర్శించారు. పాలకుర్తిలోని బసవ పురాణం గ్రంధకర్త పాల్కూరికి సోమనాథుడు స్మృతివనాన్ని తిలకించి మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ప్రత్యేక చరిత్ర ఉందని. తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కూరికి పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో దండ లక్ష్మన్‌రావు, లక్ష్మీ, వెంకటనర్సయ్య, రిటైర్డు ఈవో దేవులపల్లి సదానందం, డాక్టర్ రాపోలు సత్యనారాయణ, డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, మధుసూదన్, నిరంజన్ ఉన్నారు.

న్యూస్ రీల్

చుక్కా సత్తయ్యకు నివాళి

బచ్చన్నపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ ఒగ్గు కథ పితామహుడు చుక్కా సత్తయ్య వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ఒగ్గు, బీర్ల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిలి సిద్దులు మాట్లాడుతూ సత్తయ్య ఒగ్గుకళను ప్రపంచవ్యాప్తం చేసి కళాకారులకు గుర్తింపు తీసుకువచ్చాడన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎనుగుల కనకయ్య, కుమార్, సురేశ్, సత్తయ్య, రమేశ్, రాములు, పోశయ్యపర్షయ్య, నాగరాజు పాల్గొన్నారు.

రిజర్వాయర్ నిర్మించాలి

బచ్చన్నపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో రిజర్వాయర్ నిర్మించి భూగర్భ జలాలు పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సీపీఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. శనివారం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. మండల కమిటీ పలు తీర్మానాలు ఆమోదించి వెల్లడించారు. సాల్వాపూర్-మన్‌షాన్‌పల్లి శివారులో రిజర్వాయర్ నిర్మాణం చేపడితే బాగుంటుందన్నారు. జూనియర్ కళాశాల ఏర్పాటు, ప్రభుత్వాసుపత్రిఅప్‌గ్రేడ్, చిన్నరామన్‌చర్ల శివారులోని గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు బండకింది బాల్‌నారాయణ గౌడ్, మినలాపురం ఎల్లయ్య, రావుల రవీందర్ రెడ్డి, బైరగోని బలరాములు, అన్నెబోయిన రాజు, తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, గోలకొండ ఈదమ్మ, లక్ష్మీ, కల్పన పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

జనగామ రూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): గాలికుంటు వ్యాధులను అరికట్టేందుకు పశువులకు టీకాలు వేయించాలని పశువైద్యాధికారి శ్రీకాంత్ అన్నారు. పెద్దపహాడ్ గోపాలమిత్ర పరిధిలోని కళ్యాణ్‌నగర్‌లో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ జైపాల్‌రెడ్డి, ఎల్‌ఎస్‌ఏ హఫీజ్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్

లింగాలఘణపురం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): నేలపోగులలో ఆరోవార్డు పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్ నుంచి శనివారం హై ఓల్టేజీ విద్యుత్ సరఫరా కావడంతో పలువురి గృహోపకరణాలు కాలిపోయినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక సమస్య రాగా సరిచేసిన వెంటనే హైఓల్టేజీ సరఫరా అయింది. పరీదుల ఆంజనేయులు, భీమగోని అనిల్, తదితరుల టీవీలు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, లైట్లు కాలిపోయాయి.

మహాసభను సక్సెస్ చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఈనెల 12 రంగరాగూడెంలో జరిగే సీపీఎం మండల మహాసభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు కోరారు. శనివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఘన్‌పూర్‌లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. 16వ వార్డులో ప్రజలు 25ఏళ్లుగా సరైన డ్రైనేజీ వ్యవస్థలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్, కొడెపాక యాకయ్య, కుర్ర ఉప్పలయ్య, సిద్దుల సుదర్శన్, భాస్కర్, అంజయ్య, రాములమ్మ, మంద మహేందర్, పరమేష్ పాల్గొన్నారు.

ఐదో పేజీ తరువాయి

చుక్క సత్తయ్య ఒగ్గుకళకు దిక్సూచి



సభలో మాట్లాడుతున్న ఉపాసన

సాధించుకోవాలని సూచించారు. కళారంగానికి దిక్సూచిగా నిలిచిన చుక్క సత్తయ్య దారిలో ఆయన వారసుడిగా ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ అవార్డు గ్రహీత ఒగ్గు రవి ముందుకు సాగుతుండటం అభినందనీయమన్నారు.

ఆల్ ఇండియా యాదవ మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పృథ్వీరాజ్, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్‌పర్సన్ బాల్దె సిద్దిలింగం, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్‌పర్సన్ సేవెల్లి సంపత్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి భూమన్న, హైకోర్టు అడ్వకేట్ గొరిగె మల్లేశం మాట్లాడుతూ మారుమూల పల్లెలో జన్మించి పేదరికపు జీవితాన్ని గడిపిన డాక్టర్ చుక్క సత్తయ్య తన కళా పటిమను అంతర్జాతీయ స్థాయిలో విస్తరింపచేయడం కురుమ సామాజిక వర్గానికి గొప్ప ఖ్యాతిని తెచ్చిపెట్టిందన్నారు. కవులు కళాకారుల పుట్టినిల్లుగా వర్ధిల్లుతున్న జనగామ జిల్లాలో ఒగ్గు డోలు కళాకారులు చుక్క సత్తయ్య చూపిన దారిలో నడుస్తూ ఒగ్గు కళాసాంప్రదాయాన్ని దశదిశలా చాటుతుండటం అభినందనీయమన్నారు. స్వగ్రామంలో మొదలైన చుక్క సత్తయ్య విగ్రహావిష్కరణ రాష్ట్రం నలుమూలల్లో ఏర్పాటు చేసేందుకు ఒగ్గు కళాకారులు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత ఒగ్గు రవికుమార్, చౌదరిపల్లి శేఖర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య, రేవు క్రిష్ణయ్య, చౌదరిపల్లి పర్వతాలు, చౌదరిపల్లి ఆంజనేయులు, శ్రీశైలం, ఒగ్గు మధు, బొప్పనపల్లి ఐలయ్య పాల్గొన్నారు.

తప్పులు దొర్లితే చర్యలు

ఫారంలో ఉన్న ప్రతి ప్రశ్నను చదివి ప్రభుత్వం సమగ్ర సమాచార సేకరణకే అందించిన బుక్‌ను పరిశీలించి. ఫారం నింపేటప్పుడు కోడ్ ప్రశ్నలను తప్పనిసారిగా సమాధానం రాయాలన్నారు. సర్వేలో నింపిన కుటుంబ వివరాలను ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుందని, ఎట్టి పరిస్థితిలో వివరాలను ఇతరులకు తెలియనివ్వమని స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జనగామ ఆర్డీవో గోపిరామ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

- స్టేషన్‌ఘన్‌పూర్: సర్వే సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా హెచ్చరించారు. చుంద్రుతండాలో సర్వేను తనిఖీ పరిశీలించారు. సర్వే సమయంలో ఎన్యుమరేటర్లు ప్రజల పట్ల విసుగు చెందవద్దన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ శారద, రాజశేఖర్ పాల్గొన్నారు.



జనగామలో సర్వే తీరును పరిశీలిస్తున్న కలెక్టర్

అంగన్‌వాడీలకు మహర్దశ

నిర్వహణ తీరును కలెక్టర్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో కొన్ని కేంద్రాల్లో ఆధునిక హంగుల పనులు చేపట్టిన అధికారులు త్వరలో పూర్తి చేసి ప్రారంభించేందుకు సమాయత్తమయ్యారు.

జిల్లాలో 695 అంగన్‌వాడీ కేంద్రాలు...

జిల్లాలో మొత్తం 695 అంగన్‌వాడీ కేంద్రాలుండగా వాటిలో 23,656 మంది పిల్లలున్నారు. 695కేంద్రాల్లో 223 కేంద్రాలకు మాత్రమే శాశ్వత భవనాలున్నాయి. మిగతావి అద్దె భవనాల్లోనే పని కొనసాగుతున్నాయి. మొదటి దశలో 33 అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఆధునీకరణకు గాను ఒక్కో కేంద్రానికి గాను లక్ష రూపాయల నిధులు కూడా విడుదలయ్యాయి. దశల వారీగా పనుల నిర్వహించి జనగామ జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు ఆధునిక హంగులు కల్పించేందుకు దశల వారీగా పనులు నిర్వహిస్తున్నారు. తొలి దశలో సొంత భవనాలు ఉన్న వాటిని ఎంపిక చేసి తరువాత అద్దె భవనాలకు కొత్త భవనాలు నిర్మించి వాటిని కూడా ఆధునీకరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

డ్రెయినేజీ అస్తవ్యస్తం

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): డివిజన్ కేంద్రం స్టేషన్ ఘన్‌పూర్ పాత సినిమా టాకీస్ ముందు ఉన్న ఇళ్ల యజమానులు డ్రైనేజీ జామై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 3వ వార్డులోని ఈ మురికి కాలువ మట్టి, చెత్త, చెదారంతో నిండి పోయి నెలలు, ఏళ్ల గడుస్తున్నా పట్టించుకునే వారు లేరని వాపోతున్నారు. మురికి నీరు ఎప్పటికప్పుడు ప్రవహించక ఇళ్ల ముందే నిల్వ ఉంటు న్నదని, దీంతో ఈగలు, దోమలు, దుర్వాసనతో సతమతమవుతున్నా మని చెబుతున్నారు. ఒక వైపు స్వచ్ఛతా కార్యక్రమాలపై తరచు వారోత్సవాలు, పక్షోత్సవాలు అంటూ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం పారిశుధ్యంపై దృష్టి సారించాలంటున్నారు. సమస్యపై జీపీ గత ఈఓకు ఎన్ని మార్లు విన్నవించినా ఫలితం లేదని ఆరోపిస్తున్నారు. ప్రస్తుత ఈఓ ఐనా డ్రైనేజీని బాగు చేసి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.





మూడోవార్డులో జామైన డ్రైనేజీ..